MOVIE TIME
ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక
17.09.2024
మంగళవారం | మెదక్
www.prajaswaramdaily.com


# ప్రియాంక అరుళ్ మోహన్ చీర కట్టులో అదిరింది

తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్ గా నాని గ్యాంగ్ లీడర్' సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ ప్రియాంక అరుళ్ మోహన్. కర్ణాటకలోని బెంగళూరులో జన్మించిన ఈ అమ్మడు 'ఒంధ్ కతే హెల్లా' సినిమా తో కన్నడ సినిమా పరిశ్రమలో అడుగు పెట్టింది. మొదటి సినిమాలో గెస్ట్ గా నటించిన ప్రియాంక మోహన్ ఆ తర్వాత తెలుగులో నాని తో కలిసి నటించింది. ఆ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకోకున్నా ప్రియాంక మోహన్ కి మంచి గుర్తింపు లభించింది. ఆ వెంటనే శర్వానంద్ హీరోగా రూపొందిన శ్రీకారం సినిమాలో నటించింది. ఆ సినిమా తర్వాత తమిళ సినిమాల వైపు వెళ్ళింది. ద్యుడు, ఏతార్కుం తూనింధవన్, డాన్, టిక్ టాక్, కెప్టెన్ మిల్లర్ సినిమాలతో తమిళ ప్రేక్షకులను అలరించింది. తాజాగా తెలుగు లో ఈమె సరిపోదా శనివారం సినిమా తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. భారీ అంచనాల నడుమ రూపొందిన ఆ సినిమాకు పాజిటివ్ టాక్ వచ్చింది. నానితో కలిసి ప్రియాంక అరుళ్ మోహన్ వరుసగా రెండో సినిమాను చేసింది. రెండు సినిమాలూ డీసెంట్ హిట్ ను సొంతం చేసుకున్న నేపథ్యంలో ముందు ముందు వారి కాంబోలో మరిన్ని సినిమాలు వచ్చే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం పవన్ తో కలిసి ఈ అమ్మడు ఓజీ సినిమాలో నటిస్తోంది. కెరీర్ ఆరంభం నుంచి సింప్లీ సూపర్ అనిపించుకుంటూ ఉన్న ప్రియాంక అరుళ్ మోహన్ మరోసారి తన చీర కట్టు ఫోటోలతో సంప్లీ సూపర్ అనిపించుకుంది. చీర కట్టి, లూజ్ హెయిర్ తో కెమెరా ముందు హొయలు పోకుండా సింపుల్ గా ఫోటోలకు ఫోజ్ ఇచ్చిన ప్రియాంక మోహన్ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. నాని సినిమాల్లో ఉన్నట్లుగానే చాలా సింపుల్ గా, చాలా డీసెంట్ గా ఉన్నావు అంటూ ప్రియాంక పై ప్రశంసలు కురిపిస్తున్న వారు చాలా మంది ఉన్నారు. సరిపోదా శనివారం సినిమాలో కానిస్టేబుల్ చారులతగా ఎలా అయితే కనిపించి మెప్పించిందో అలాగే ఈ ఫోటోల్లో సింప్లీ సూపర్



# సరిపోదా శనివారం ఓటిటి డేట్ ఫిక్స్ ?

"సరిపోదా శనివారం" చిత్రం టాలీవుడ్ ప్రేక్షకులను అలరించి, సక్సెస్ గా నిలిచింది. నాచురల్ స్టార్ నాని మరియు యంగ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ కాంబినేషన్ లో వచ్చిన ఈ చిత్రం మంచి హిట్ అయినట్టు తెలుస్తోంది. చిత్రానికి సంబంధించి ఓటిటి రిలీజ్ గురించి ఇటీవల సమాచారం అందుతోంది. ప్రస్తుతం నెట్ ఫ్లిక్స్ ఈ చిత్రాన్ని స్ట్రీమింగ్ హక్కులను కొనుగోలు చేసిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ చిత్రం సెప్టెంబర్ 26 నుండి పాన్ ఇండియా భాషల్లో స్ట్రీమింగ్ అవుతుందనే వార్తలు ఉన్నాయి. దీనిపై అధికారికంగా క్లారిటీ వచ్చే వరకు, ప్రేక్షకులు అనుమానాలు తలపెట్టవచ్చు.మ్యూజిక్ డైరెక్టర్ జేక్స్ బిజోయ్ సెన్సేషనల్ మ్యూజిక్ అందించారు మరియు ఎస్ జే సూర్య విలన్ పాత్రలో మంచి ప్రదర్శన ఇచ్చారు. ప్రియాంక మోహన్ హీరోయిన్ గా నటించి, డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ ఈ చిత్రానికి భారీ



# కూలీ సెట్స్‌లో సూపర్ స్టెప్పులతో వైరల్

కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రస్తుతం రెండు అద్భుత చిత్రాలపై పనిచేస్తున్నారు: ఒకటి టీ జె జ్ఞానవేల్ దర్శకత్వంలో "వేట్టైయన్" మరియు మరోటి లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో "కూలీ". ఈ రెండు చిత్రాలు కూడా భారీ అంచనాలు పొందడం తో, అభిమానుల మధ్య మంచి ఉత్సాహం నెలకొనింది. "వేట్టైయన్" చిత్రానికి సంబంధించి, ఇటీవల విడుదలైన ఫస్ట్ సింగిల్ భారీ హిట్ అయింది. సంగీత దర్శకుడు అనిరుధ్ ఈ సాంగ్ కు సూపర్ మ్యూజిక్ అందించారు. సాంగ్ విడుదలైన తరువాత, కూలీ సెట్స్ నుండి తలైవర్ రజినీకాంత్ మరియు ఇతర టీం సభ్యులు ప్రత్యేకంగా స్టెప్పులేసి, ఈ సాంగ్ ని మరింత ఆకర్షణీయంగా మార్చారు. ఈ స్పెషల్ స్టెప్స్ వీడియోని లైకా ప్రొడక్షన్స్ సంస్థ పంచుకుంది, దీనికి అభిమానులు ఆసక్తిగా స్పందించారు. రజినీకాంత్ సింపుల్ లుక్స్ లో కూడా తన ప్రత్యేకమైన స్టైల్ ను చూపించి, ఈ వీడియోకు అదనపు ఆకర్షణను అందించారు. ఇక "కూలీ" చిత్రానికి సంబంధించి ఇంకా సమాచారం లేకపోయినప్పటికీ, ఇందులో కూడా రజినీకాంత్ తో పాటు ఇతర ప్రముఖ నటులు నటిస్తున్నారు. ఈ రెండు చిత్రాలపై భారీ అంచనాలు ఉన్నాయి, మరియు రజినీకాంత్ అభిమానులు ప్రస్తుతం ఈ చిత్రాల విడుదల కోసం ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు




# రీరిలీజ్ అయిన ధనుష్ మూవీకి సూపర్ రెస్పాన్స్!

కోలీవుడ్ స్టార్ యాక్టర్ ధనుష్ చివరిసారిగా రాయన్ చిత్రంలో కనిపించాడు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద 100 కోట్ల రూపాయలకి పైగా వసూళ్లు సాధించి, సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈ హీరో నటించిన 3 మూవీ 2012 లో థియేటర్లలో రిలీజ్ అయ్యి తెలుగులో ఫ్లాప్ గా నిలిచింది. కానీ, యూత్ ను మాత్రం బాగానే అలరించింది. ఈ చిత్రం తాజాగా రీరిలీజ్ అయ్యింది.ఐశ్వర్య రజనీకాంత్ దర్శకత్వంలో శృతి హాసన్ హీరోయిన్ నటించిన ఈ చిత్రం రీ రిలీజ్ కి మొదటి రోజు దేశ వ్యాప్తంగా 1.55 కోట్ల రూపాయల వసూళ్లను రాబట్టింది. ఇది సూపర్ రెస్పాన్స్ అని చెప్పాలి. వీకెండ్ కావడంతో సినిమా ఈరోజు కూడా మంచి వసూళ్లు రాబట్టే అవకాశాలు ఉన్నాయి. సూర్య S/o కృష్ణన్ రీ – రిలీజ్ మంచి విజయం సాధించింది. 3 చిత్రం కూడా అదే రేంజ్ లో సక్సెస్ కావడంతో మరిన్ని చిత్రాలు




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336, EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999